నేటి దినపత్రిక
సూర్య
గురువారం
28 డిసెంబర్
2023
పేజీలు 8
పల్నాడు జిల్లా

# వై నాట్ ఏపీ
# కదలి రండి..




## కాంగ్రెస్ గొంతుక వినిపిద్దాం..

- తెలంగాణా విజయంతో ఆంధ్రపై కన్ను
- 30 మంది ఆంధ్ర నేతలతో అధిష్టానం సమావేశం
- రాహుల్ బేటీలో వైఎస్ షర్మిల ప్రస్తావన,
- నేతల్లో వ్యక్తమైన పూర్తి స్థాయి సానుకూలత
- స్తబ్దుగా ఉన్న నేతలను పిలుస్తున్న రాష్ట్ర కాంగ్రెస్
- సిపిఐ, సిపిఎం, టిడిపి పార్టీలతో జట్టుపై యోచన
- కాంగ్రెస్ పునర్జీవం కోసం తంటాలు
- మాణిక్యం ఠాగూర్ ఎంట్రీతో దూకుడు

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

130 ఏళ్ళ చరిత్ర..దేశ వ్యాప్తంగా విస్తృతమైన నెట్‌వర్క్, నేతలు, కేడర్ ఉన్న ఘన చరిత్ర.. అధికారం ఉన్నా లేకున్నా చలించని పార్టీ, కార్యకర్తలైనా.. నాయకులైనా విశాల గళం వినిపించే స్వేచ్ఛ. అదే కాంగ్రెస్ పార్టీ. రాష్ట్ర విభజనకు ముందు దశాబ్దకాలం ఉమ్మడి ఆంశ్రీనధ్రప్రదేశ్‌లో తిరుగులేని ఆధిపత్య, అధికారం చెలాయించిన పార్టీ రాష్ట్ర విభజన తరువాత తన ఉనికినే కోల్పోయిందనటంలో అతిశయోక్తి లేదు. కేడర్ యావత్తు చల్లాచెదురైంది. 70 శాతం కాంగ్రెస్ కేడర్ నేతలు వైసిపి పార్టీలో చేరిపోయారు.ఏపిలో సున్నా రాజకీయం చేస్తున్న కాంగ్రెస్ ఇప్పుడిప్పడే జవజీవాలు తెచ్చుకుంటోంది. తెలంగాణాలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ అదే దూకుడును ఏపిలో కొనసాగించాలన్న పట్టుదలతో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.గడిచిన పదేళ్ళలో ఏపి లో ఒక్క సీటు కూడా లేని

మిగతా 3వ పేజీలో

## ఏపీలో లెఫ్ట్, టీడీపీతో కాంగ్రెస్ జట్టు..?

ఏపిలో లెఫ్ట, టిడిపి పార్టీలతో జత కట్టే యోచనలో కాంగ్రెస్ యోచిస్లున్నట్లు సమాచారం అందుతోంతిండియా కూటమిలో భాగంగా లెఫ్ట పార్టీలు ఇప్పటికే సానుకూలత వ్యక్తమైన నేపధ్యంలో టిడిపి రాకపై మాత్రం సందిగ్ధత ఉంది.ఏపిలో బలంగా ఉన్న వైపిపిని ఎదిరించాలంతే అనేక పార్టీలు కలవాల్సిన అవసరం ఉందని గుర్తించిన కాంగ్రెస్ వైసిపిని నిలువరించాలంటే వైఎస్ షర్మిలా రావాల&ఇసందేనన్న భావనకు వచ్చింది. ఈ తరుణంలో కాంగ్రెస్ నుంచి వచ్చిన నేతలే 80 శాతం వైసీపీలో ఉన్నారు. కాగా, ఇప్పటికే వైసిపి కొందరు అసంతృప్తిగా ఉన్న నేపధ్యంలో వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించాలని కాంగ్రెస్ భావిస్తోంది. రండి.. కదలిరండి ఏపిలో కాంగ్రెస్ గొంతుక వినిపద్దాం అంటూ పిలుపునిస్తోంది. ఏపి పిసిసి ఆధ్వర్యంలో జరుగనున్న జిల్లా, నియోజకవర్గం స్థాయి సమావేశాలలో ఈ మేరకు పిలు ఇవ్వాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలని కూడా ఆదేశించినట్లు తెలుస్తోంది.



తెలంగాణ రాష్ట్రం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి దాచేపల్లి వచ్చిన సందర్భంగా ఆయన మిత్రబృందం నేటి దినపత్రిక సూర్య బ్యూరో బలుగూరి నరసింహారావు, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జాకీర్ హుస్సేన్ , గామాలపాడు మాజీ సర్పంచ్ సంక్రాంతి వీరయ్య, సొసైటీ అధ్యక్షుడు బత్తుల లింగారెడ్డి,వైసిపి నాయకులు మాసెట్టి బుజ్జి, కౌన్సిలర్ వందనపు వెంకటరామయ్య, వేముల శ్రీహరి, దుబాయ్ వెంకటరెడ్డి, కాసారం అంకిరెడ్డి, మందపాటి వీరారెడ్డి, బొడ్డు నాగేశ్వరరావు, కోల జంపాల్ రెడ్డి, షేక్ సైదా, మదర్ స్వచ్ఛంద సంస్థ రత్నం తదితరులు పాల్గొన్నారు.

దాచేపల్లి, మేజర్ న్యూస్




# గోపిరెడ్డిపై నిరసన జ్వాలలు

- గోపిరెడ్డికి టిక్కెట్టు ఇవ్వొద్దంటూ నినాదాలు
- తాడేపల్లి సీఎం పేషీ వద్ద వైసిపి అసమ్మతి వర్గం ఆందోళన

**నరసరావుపేట మేజర్ న్యూస్**

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పై తమ పార్టీ అసమ్మతి వర్గం చేస్తున్న నిరసన పోరాటం చిలికి చిలికి గాలి వానగా మారింది. గత రెండు రోజుల క్రితం 2024 అసెంబ్లీ ఎన్నికల్లో నరసరావుపేట అభ్యర్థిగా సీటు తనకే కేటాయించారని సిట్టింగ్ ఎమ్మెల్యే గోపిరెడ్డి చెప్పుకున్నారు. ఇది జీర్ణించుకోలేని వైసీపీలో అసమ్మతి నేతలు దాదాపు 200 మంది తాడేపల్లి కేంద్ర కార్యాలయం వద్దకు వెళ్లి ఆందోళన చేశారు. అక్కడ నుంచి సీఎం క్యాంపు కార్యాలయం వద్దకు చేరి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని కలవాలని నినాదాలు చేశారు. “జగన్ ముద్దు గోపిరెడ్డి

మిగతా 3వ పేజీలో



## విలేకరులపై దాడులు జరగకుండా చూడాలి



గురజాల, మేజర్ న్యూస్: గురజాల పట్టణంలో నిన్న రాత్రి ఫ్లెక్సీల వివాదంలో టిడిపి వైసిపి గొడవ జరుగుతున్న సందర్భంలో కొంతమంది మీడియా మిత్రులు వీడియోలు ఫోటోలు చిత్రీకరిస్తున్న సమయంలో గుర్తుతెలియని కొంతమంది వైసిపి కార్యకర్తలు మీడియా మిత్రులపై దౌర్జన్యానికి దిగి సెల్ ఫోన్లు లాక్కొని కర్రలతో మీదకి వచ్చి వీరంగం సృష్టించారు. ఈ సంఘటనపై ఆర్డీవో రమణ కాంత్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేసి దాడులు జరగకుండా చూడాలని మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షైక్ షైదా కోరారు.. ఆర్డీవో స్పందిస్తూ సీఐ బాలకృష్ణ తో మాట్లాడి విలేకరులపై దాడులు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గురజాల మండల సీనియర్ విలేకరులు అలరాజు,సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన



మాచవరం, మేజర్న్యూస్: మాచవరం మండల ప్రజలకు ఈవీఎంల ద్వారా ఓటు నమోదు పై అవగాహన కల్పించనున్నట్లు తాసిల్దార్ ప్రసాద్ తెలిపారు. బుధవారం విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలోని పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎం ల వాడకంపై ఓటర్లకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నా మని తెలిపారు. ఈ సదస్సులలో బి ఎల్ వో లు అందుబాటులో ఉంటారన్నారు. రాష్ట్ర ఎన్నికల అధికారులచే నిర్వహిస్తున్న ఈ అవకాశాన్ని ఓటర్లు తప్పనిసరిగా వినియోగించుకోవాలని తాసిల్దార్ కోరారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



గురజాల, మేజర్న్యూస్: గురజాల పట్టణంలోని అనిగ్రేస్ వృద్ధాశ్రమం నందు గురజాల వాస్తవ్యులు ఈదర సుబ్బారావు మరియు పల్లెగుంత గ్రామవాస్తవ్యులు జాస్తి వెంకయ్య ఇద్దరి ఆధ్వర్యంలో వృద్ధులకు ప్రస్తుత చలికాలంలో చలికి వృద్ధులు పడుతున్న ఇబ్బందులు దృశ్య వృద్ధులను ప్రేమించి సహృదయంతో దుప్పట్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమంలు నిర్వహించారు. తదుపరి వృద్ధాశ్రమ నిర్వాహకులు ఈదర సుబ్బారావు–రాణి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జానకిరామ్ గూడూరితో పాటుగా ఆశ్రమ నిర్వాహకుడు చింతకాయల యేసయ్య పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాల ఊపిరి గుల్జార్



వినుకొండ, మేజర్న్యూస్: సమాజ మార్పు కోసం నిరంతరం కృషిచేసిన అభ్యుదయ వాది కామ్రేడ్ గుల్జార్ అని పలువురు వక్తలు కొనియాడారు. ఇటీవల మృతి చెందిన పట్టణానికి చెందిన ప్రముఖ హేతువాది, ప్రజా ఉద్యమాల ప్రేమికుడు కామ్రేడ్ గుల్జార్ సంస్మరణ సభ బుధవారం ఉదయం వినుకొండ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగింది. రెడ్డిబోయిన ప్రసన్నకుమార్ అధ్యక్షతన జరిగిన సభలో పదవులు రాజకీయ ప్రజా సంఘాల నేతలు పాల్గొని ప్రసంగిస్తూ సమాజంలో వర్గ దూపిడి కుల మతాల వ్యత్యాసం ఆర్థిక సామాజిక అంతరాలు సమూలంగా అంతరించిన నాడే సోషలిస్టు వ్యవస్థ ఆవిర్భవిస్తుందని మనస్ఫూర్తిగా నమ్మి ఆ ఆ ఉద్యమాల బాటలో చివరి వరకు కొనసాగిన గుల్జార్ అభినందనీయుడని అన్నారు. ఇంకా ఈ సభలో టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సీనియర్ నాయకులు షేక్ ఇస్మాయిల్, ప్రజా సంఘాల నాయకులు కోటా నాయక్, షేక్ సుభాని, మధు, కొండలు, సిపిఎం నాయకులు కే హనుమం త రెడ్డి తదితరులు మాట్లాడుతూ గుల్జార్ ఆశయ సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన అన్నారు. కార్యక్రమంలో గుల్జారి కుటుంబ సభ్యులు, వివిధ ప్రజా సంఘాల అభిమానులు, స్నేహితులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

# వైసీపీతోనే మత్స్యకారుల అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే పిన్నెల్లి



విజయపురిసౌత్, మేజర్న్యూస్: వైసిపితోనే మత్స్య కారుల అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వవిప్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పీఎం మత్స్యసంపద యోజన పథకం కింద విజయపురి సౌత్ కు చెందిన కారే మునలయ్య రాయితీపై కొనుగోలు చేసిన నూతన వాహనాన్ని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మంగళ వారం ప్రారంభించి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా జలాశయాలలో చేప పిల్లల విడుదల, నూతన వాహనాలు అందజేత వంటి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అనంతరం మత్స్య శాఖ అధికారి ఎస్.సంజీవ రావు మాట్లాడుతూ మత్స్యకారుడైన కారే మునలయ్యకు పీఎం మత్స్య సంపద యోజన పథకం కింద సబ్సిడీ కల్పిస్తూ నూతన వాహనం అందించడం జరిగిందన్నారు. అవకాశాలను మత్స్యకారులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మత్స్యశాఖ మాచర్ల అభివృద్ధి అధికారి టి. శ్రీనివాసరావు, వైసిపి నాయకులు పలువురున్నారు.

## "ఆడుదాం ఆంధ్ర" సరే జాబు ఎక్కడ జగన్ రెడ్డి




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్న్యూస్: వంద కోట్ల ప్రజాధనాన్ని వైసీపీ ప్రచారానికి వాడుకుంటూ... ఆడుదాం ఆంధ్ర పేరుతో యువతను మోసం చేస్తున్న జగన్ రెడ్డి క్రీడల పేరుతో మీరు నిర్వహించే కార్యక్రమాలకు కనీసం ఆట స్థలాలు కూడా లేవు...ఏ విధంగా మీరు కార్యక్రమాలు నిర్వహిస్తారు...!? అని తెలుగు యువత నాయకులు ప్రశ్నించారు. బుధవారం "కన్నా" క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు కల్పిస్తాను అని చెప్పి ఎక్కడ కూడా జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా ఉద్యోగాలు కల్పించకుండా చదువుకొని యువత ఖాళీగా గంజాయి మద్యానికి అలవాటు పడి యువత భవిష్యత్తు ఆగం చేసుకుంటే ఈ ఐదు సంవత్సరాలలో ఎక్కడ కూడా యువత గురించి పట్టించుకోని జగన్ రెడ్డి నేడు ఆడుదాం ఆంధ్ర అనే పేరుతో క్రీడలు నిర్వహించటం సిగ్గుచేటన్నారు. ఈ ఐదు సంవత్సరాల్లో ఏక్కడ కూడా క్రీడల గురించి పట్టించుకోని జగన్ రెడ్డి క్రీడాకారులను అవమానించాడని సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చిన్నబోయిన రాఘవ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి వక్కంటి అజయ్ కుమార్, పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు షేక్ వలి, నాగం కార్తీక్, జిల్లా తెలుగు యువత కార్యదర్శి నరేంద్ర, సత్తెనపల్లి పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు ప్రకాష్ రావు, నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి శేషయ్య, ఉమా మహేష్, సుబ్బు, అంగలాల పుల్లారావు, గణేష్ పాల్గొన్నారు.

## ఎంఎల్ఆర్ ఫౌండేషన్ ఉత్తమ సేవలకు నంది పురస్కారం



రెంటచింతల, మేజర్న్యూస్: మండల కేంద్రమైన రెంటచింతలలోని ఎంఎల్ఆర్ ఫౌండేషన్ వివిధ రంగాల్లో అందించిన ఉత్తమ సేవలకు గుర్తింపుగా నంది పురస్కారం లభించింది.ఈ మేరకు ఎంఎల్ ఆర్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షురాలు మోదుగు భాను మతికి తెలంగాణ ప్రభుత్వం,మెగా ఎంటర్ ప్రైజెస్ సంయుక్తంగా గత మంగళవారం రాత్రి హైదరాబాదులోని బిర్లా మందిర్లో నంది అవార్డును ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. విద్యార్థుల కు ఉచిత కంప్యూటర్ విద్య,యువతకు ఉద్యోగ కల్పన లో భాగంగా నైపుణ్య శిక్షణ,పోటీ పరీక్షల్లో సన్నద్ధత, పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కార్యక్రమాలు తదితర సామాజిక సేవలకు గుర్తింపుగా ఎంఎల్ఆర్ ఫౌండేషన్ నంది అవార్డు ఎంపికైనట్లు మెగా ఎంటర్ ప్రైజెస్ డైరెక్టర్ నందిని రెడ్డి సన్మాన సభలో ప్రకటించారు.కాగా ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం రెంట చింతల కు వచ్చిన నంది అవార్డు గ్రహీత భాను మతిని ఆమె నివాసంలో ఎంపీపీ దాసరి చౌడేశ్వరి కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ సామాజిక సేవలో ఎంఎల్ ఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని,వాటికి గుర్తింపుగా గౌరవం లభించడం హర్షణీయ మన్నారు. ఫౌండేషన్ సేవలు మరింతగా విస్తృత పరిచి మరెన్నో గౌరవ పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. సన్మాన కార్యక్రమంలో ఫౌండేషన్ మేనేజర్ కల్యాణ్, మోదుగు శ్రీనివాసులరెడ్డి,సీతారావమ్మ, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూభారీ ర్యాలీ



పిడుగురాళ్ల టౌన్, మేజర్న్యూస్: అంగన్వాడి సమస్యల పరిష్కరించాలని కోరుతూ పిడుగురాళ్ల పట్టణంలో బుధవారం బంగ్లా సెంటర్ నుంచి బ్యాంక్ సెంటర్ మీదుగా గంగమ్మ గుడి దగ్గర ఎమ్మెల్యే ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ఆఫీస్ ముందు కూర్చొని అంగన్వాడీలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. 16 రోజులుగా అంగన్వాడీ కార్యకర్తల సమ్మె చేస్తుంటే పట్టించుకున్న దాఖలాలు లేవు అన్నారు. అంగన్వాడీల పట్ల ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలని, ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఇంటిని ముట్టడించిన అంగన్వాడీలు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చినటువంటి హామీలను నిలబెట్టుకోవాలని ,వెంటనే వేతనాలు పెంచాలని ,గ్రాడ్యుటీని అమలు చేయాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఎఫ్ఆర్ఎస్సి ఆఫ్ రద్దు చేయాలని తదితర మా యొక్క న్యాయమైన అభిమానులు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో అక్కడే కూర్చొని నినాదాలు చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, రైతు సంఘం నాయకులు ఏపూరి గోపాలరావు పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రత కార్యక్రమంలో సి.ఐ.టి.యు నాయకులు తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయకుండా ప్రభుత్వం చర్చల పేరుతోటి మోసం చేస్తుందని కనుక వారి సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు దశల వారీగా ఆందోళన చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, సంపత్ వెంకటకృష్ణ ,షేక్ బాబు,రైతు సంఘం నాయకులు బుంగనాగేశ్వరావు, అంగన్వాడి నాయకులు డి శాంత మని, షేక్ హజర, శివరంజని, వెంకటరమణ, వెంకట రమణ, కవిత, దేవ కుమారి ,మల్లేశ్వరి, సుమతి, ప్రమీల, జ్యోతి, భవాని తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి




చిలకలూరిపేట, మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెలో భాగంగా చిలకలూరి పేటలో సిఐటియు నాయకులు పెరుబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎం రాధాకృష్ణ, ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ సుభానిలు మద్దతు తెలిపారు. ప్రభుత్వం త్వరగా వారి డిమాండ్లను తీర్చి సానుకూలంగా స్పందించాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ యం. రాధాకృష్ణ, ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, జిల్లా కాంగ్రెస్ సేవ దళ్ అధ్యక్షులు జాస్తి నాగాంజనేయులు. తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శుక్లముల పరీక్షలు

ఈపూరు, మేజర్న్యూస్: మండలం లోని కొచ్చర్ల,బొగ్గరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో లో వినుకొండ మాజీ శాసనసభ్యులు మరియు పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు ఆదేశాల మేరకు శుక్రవారం ఉచిత కంటిశుక్లముల మెగా క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు. శంకర కంటి హాస్పిటల్ పెదకాకాని డాక్టర్ల నేతృత్వంలో నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు. శుక్రవారం 29.12.23 ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు కంటి పరీక్షలు నిర్వహించటం జరుగుతుంది అన్నారు. శుక్లాల ఆపరేషన్ అవసరమైన వారిని అదే రోజు మధ్యాహ్నం అక్కడ నుండే ప్రత్యేక బస్సులో పెదకాకాని శంకర కంటి హాస్పిటల్ కి పంపించి కంటి శుక్లాలు ఆపరేషన్ చేపించి పంపించడం జరుగుతుందని తెలియజేసారు. కావున మండలం లోని అన్ని గ్రామాలలో కంటి శుక్లములతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# వై నాట్ ఏపీ.. కదలి రండి..

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ వై నాట్ ఏపి అంటూ కదం తొక్కాలని చూస్తోంది. ఇప్పటికే రాష్ట్రం వ్యవహారాల ఇన్‌చార్జిగా మాణిక్యం ఠాగూర్ నియమితులైన దగ్గరనుంచి ఏపి కాంగ్రెస్ దూకుడుమీద ఉంది.ప్రస్తుత ఏపి కాంగ్రెస్ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు స్తబ్దుగా ఉన్న నేతలను తట్టి లేపడం, మాణిక్యం ఠాగూర్‌ను వ్యవహారాల ఇన్‌చార్జిగా నియమితులు అవ్వడం దగ్గరనుంచి ఏపి కాంగ్రెస్‌లో చలనం మొదలైంది.ఇందుకు అనుగుణంగా అనేక ప్రణాళికలను సిద్ధం చేసుకుంది.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల ఏపి కాంగ్రెస్‌లో కీలక భూమిక పోషిస్తుందన్న ప్రచారం నేపథ్యంలో కాంగ్రెస్ వ్యూహాత్మకంగా పావుల కదుపుతుందన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది.ఇలా ప్రచారం జరుగతోన్న నేపథ్యంలోనే ఏపి కాంగ్రెస్ నేతలను డిల్లీకి పిలిపించిన కాంగ్రెస్ అధిష్టానం బుధవారం వారితో సమావేశం అయింది. రాష్ట్రంలో అనుసరించాల్సిన వ్యూహాన్ని నేతలతో చర్చించినట్లు తెలుస్తోంది. చర్చలలో వైఎస్ చర్మిల విషయాన్ని రాహుల్ గాంధీ వెల్లడించగానే అందరూ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం ఉంది.ఒక వేళ వైఎస్ షర్మిల ఏపి కాంగ్రెస్ చీఫ్‌గా వస్తే ఎవరికీ అభ్యంతరం లేదుగా అని రాహూల్ అడిగినట్లుగా ప్రచారం జరుగతోంది. అన్నీ సానుకూలపవనాలు వస్తున్న నేపథ్యంలో ఏపిలో అన్నీ పార్టీలతో నడవాలని కూడా కాంగ్రెస్ అధిష్టానంలో ఉన్నట్లు తెలుస్తోంది.

**కాంగ్రెస్‌కు మళ్ళీ పునర్జీవం రానుందా..?**

ఏపిలో మళ్ళీ కాంగ్రెస్‌కు పనుర్జీవం రానుందా..? అన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా ఏపి కాంగ్రెస్‌లో చోటు చేసుకుంటున్న పరిణామాలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులు అయ్యే విధంగా జరుగుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఉమ్మడి గుంటూరు జిల్లాను పదేళ్ళపాటు శాసించింది. 17 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఒక్కటి మినహా అన్నింటిని కైవశం చేసుకుంది. అలాంటి కాంగ్రెస్ 2014 రాష్ట్ర విభజన తరువాత ఉనికినే కోల్పోయింది. ముఖ్యంగా రాజధాని జిల్లాలు అయిన ఉమ్మడి గుంటూరు, ఉమ్డి కృష్ణా జిల్లాలో చట్ట సభలకు వెళ్ళే విధంగా అభ్యర్ధులును ఖరారు చేయడానికి కసరత్తు చేస్తోంది. దీనికి తోడు వైఎస్ షర్మిలా రాష్ట్ర కాంగ్రెస్ ఛీప్ అవుతుందని ప్రచారం జరుగతోన్న క్రమంలో కాంగ్రెస్‌కు పునర్జీవం వస్తుందని కాంగ్రెస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్యే గోపిరెడ్డిపై నిరసన జ్వాలలు

(మొదటి పేజీ తరువాయి)

వద్దు" అంటూ ప్ల కార్డులు ధరించి నినాదాలు చేశారు. సీఎం క్యాంప్ కార్యాలయానికి అనుమతి లేదు అంటూ పోలీసులు వారిని అడ్డగించారు. దాంతో అక్కడ కొంత ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. మాజీ మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ హనీఫ్ , రొంపిచర్ల జడ్పిటిసి సభ్యులు పిల్లి ఓబుల్ రెడ్డిలు విలేకరులతో మాట్లాడుతూ సిట్టింగ్ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చర్యల వల్ల పార్టీ బలహీన పడిందని అన్నారు. 2024 ఎన్నికల్లో గోపిరెడ్డి మినహా ఎవరికి టికెట్ కేటాయించిన పార్టీ గెలుపు కోసం పని చేస్తామని అన్నారు.

**సీఎం క్యాంప్ కార్యాలయం వద్ద ఏం జరిగింది..?**

క్యాంపు కార్యాలయంలో మంత్రులు, ఎమ్మెల్యేలతో వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి, ధనుంజయరెడ్డి సమీక్షలు చేశారు. ఇదే తరుణం అని భావించిన నరసరావుపేట అసమ్మతి నేతలు ఆందోళన చేశారు. దీనిపై స్పందించిన సజ్జల రామకృష్ణారెడ్డి తమ పార్టీ బలంగా ఉన్నది కాబట్టే అసెంబ్లీ నేతలు ఉన్నారని అన్నారు. ఏ పార్టీకైనా అసమ్మిత నేతలు ఉండటం సహజమేనని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అసమ్మతి కొనసాగుతున్న నియోజకవర్గాలను ప్రత్యేకంగా సమీక్ష చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 11 నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలను మార్చగా బుధవారం మరికొంతమంది మంత్రులు, ప్రజాప్రతినిధులకు సీఎంవో నుంచి పిలుపురావటంతో రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది.వైఎస్సార్సీపీ ఇన్ఛార్జిల మార్పుపై సీఎం జగన్మోహన్ రెడ్డి కసరత్తు కొనసాగుతూనే ఉంది. వారిలో చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబురావు, నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకరరెడ్డి, పెనుగొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి శంకర నారాయణ, కదిరి ఎమ్మెల్యే సిద్దారెడ్డి, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. ఎమ్మెల్యేలు, మంత్రులతో ముందుగా ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, సీఎంఓ అదనపు కార్యదర్శి ధనుంజ యరెడ్డి సమావేశమై చర్చిస్తున్నారు. చర్చల్లో భాగంగా పోటీ చేసే స్థానాల మార్పులపై చర్చించారు. మార్పులు చేర్పుల్లో నరసరావుపేట నియోజకవర్గం ఉంటుందా లేదా.. ముందే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే సీటు తనదేనని ప్రకటించుకోవటంపై ఏమైనా చర్యలు ఉంటాయా.. లేవా అనే సందేహాలు నియోజకవర్గంలో వ్యక్తం అవుతున్నాయి.

## అంగన్వాడీల సమ్మె తీవ్రతరం

### ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఇల్లు ముట్టడి

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** అంగన్వాడీల సమ్మె తీవ్రతరమైంది. సమ్మెలోని దశల వారి కార్యక్రమాల్లో భాగంగా బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేల ఇల్లు ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఇంటిని అంగన్వాడీలు ముట్టడించారు. ముందుగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటి వద్ద పోలీసులు అంగన్వాడీలను అడ్డగించారు. దాంతో కొంత ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

# బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీపై యరపతినేని సమీక్ష

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అధ్యక్షతనలి గురజాల నియోజకవర్గంలోని మండల పార్టీ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, ఐ టిడిపి మండల కో-ఆర్డినేటర్లు,నాయకులతో "బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమం పనితీరుపై సమీక్షా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షలో భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, గ్యారెంటీ కార్డులను ప్రతి కుటుంబానికి అందజేసి, 2024 లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే, ఒక్కో కుటుంబానికి ఎన్ని పథకాలు వర్తిస్తాయో అందరికీ అర్ధమయ్యే విధంగా వివరించి, ప్రతీ కుటుంబానికి గ్యారెంటీ కార్డు ఇవ్వాలని చెప్పి యరపతినేని నాయకులకు, కార్యకర్తలకు పలు సూచనలు చెయ్యడం జరిగింది. పార్టీ బలోపేతానికి అవసరమైన వివిధ అంశాలపై చర్చించడం జరిగింది.



# జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** చెన్నై- కోల్ కతా జాతీయ రహదారిపై స్థానిక కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డు ఎదురుగా బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన దామిశెట్టి కిషోర్, నాదెండ్ల మండలం గణపవరంకు చెందిన కంభంపాటి కోటేశ్వరరావులు మృతి చెందడం పట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు , పార్టీ నియోజకవర్గ బూత్ కన్వీనర్ విడదల వేణుగోపినాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిలకలూరిపేట పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ఉంచిన వారి భౌతిక కాయాలను మల్లెల రాజేష్ నాయుడు, విడుదల వేణు గోపీనాథ్ బుధవారం సందర్శించి నివాళులర్పించారు. దామిశెట్టి కిషోర్, కంభంపాటి కోటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. చిలకలూరిపేట రూరల్ సీఐ , నాదెండ్ల ఎస్సై, ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మరణానంతర పరీక్షలు త్వరితగతిన పూర్తి చేసి భౌతిక కాయాలను కుటుంబ సభ్యులకు అందజేయాలని సూచించారు. పలువురు పార్టీ నాయకులు వీరి వెంట ఉన్నారు.

# ఓట్ల అక్రమాలపై చర్యలు తీసుకోండి

### పల్నాడు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, డీఆర్వోకి వినతి పత్రం

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ప్రజల్లోకి వెళ్లి, ప్రజాబలంతో గెలిచే ధైర్యం లేక జగన్ రెడ్డి ఓట్ల అక్రమాలతో గెలిచేందుకు జగన్ రెడ్డి కుట్రలు పన్నాడని సత్తెనపల్లి టీడీపీ ఇన్-ఛార్జ్ కన్నా లక్ష్మీనారాయణ,నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ చదలవాడ అరవింద బాబు ధ్వజమెత్తారు.ఈ మేరకు ఓటర్ జాబితాలోని అక్రమాల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా ఎలక్టోరల్ అధికారి,డీఆర్వో వినాయకం కు ఫిర్యాదు చేశారు.సత్తెనపల్లి,నరసరావుపేట నియోజకవర్గాల్లో డబుల్ ఎంట్రీ ఓట్లు,డెమోగ్రాఫీ సిమిలరీ ఎంట్రీస్ మరియు ఫోటో సిమిలరీ ఎంట్రీస్,ఒకే కుటుంబంలోని ఓట్లు వేర్వేరు ప్రాంతాల్లో ఉండడం పై చర్యలు తీసుకోవాలన్నారు.నాలుగున్నరేళ్ల జగన్ రెడ్డి పాలనలో అన్ని వ్యవస్థలను నాశనం చేసి,మరోసారి తప్పుడు మార్గంలో అధికారంలోకి



రావాలని ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు.విద్యుత్ భారాలు, ధరల బాదుడు,పన్నుల మోతతో జగన్ రెడ్డిని ఎప్పుడు రాష్ట్రం నుండి తరిమేద్దామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు.జగన్ రెడ్డి పాలనంతా ప్రజల్ని దోచుకోవడం,దాన్ని తాడేపల్లి కొంపలో దాచుకోవడం కోసం మాత్రమే తపించాడన్నారు.ప్రజల నుండి వినిపిస్తున్న వ్యతిరేకతను భరించలేక, అసహనంతో ఓట్ల అక్రమాలకు జగన్ రెడ్డి తెరలేపాడన్నారు.జగన్ రెడ్డి ఎన్ని రకాలుగా కుట్రలు చేసి,ఓట్లు మార్చి, తిమ్మినిబమ్మిని చేసేందుకు ప్రయత్నించినా వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డి పార్టీ సింగిల్ డిజిట్ దాటి గెలవడం అసాధ్యమన్నారు.ప్రజాస్వామ్యబద్ధంగా నడిచే తెలుగుదేశం పార్టీ గెలుపు 101 సీటు నుండి ప్రారంభం కావడం తధ్యమని కన్నా లక్ష్మీనారాయణ, డా.చదలవాడ అరవింద బాబు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బండారుపల్లి విశ్వేశ్వరరావు,సైదారావు,రాపర్ల జగ్గారావు,కడియం కోటి సుబ్బారావు,కొవ్వూరు బాబు, మన్నన్ షరీఫ్, మీరవాలి, మాబు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు సమ్మె చేస్తున్నారు. బుధవారం సమ్మెకు మద్దతు తెలిపిన సందర్భంగా అరవింద్ బాబు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు పారిశుధ్య కార్మికులకు తోడుగా ఉంటానన్న జగన్ రెడ్డి ఇప్పుడు ఎందుకు వారి బాధలు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.అధికారంలోకి వచ్చాక ఎవరూ చేయలేని పనులు చేస్తున్న మున్సిపల్ కార్మికుల కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకోవాలని ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి ఇప్పుడు వారి కాళ్లు విరగ్గొట్టేలా వ్యవహరించడం దుర్మార్గమన్నారు.మరో వైపు పారిశుధ్య కార్మికుల్ని ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ పరిధిలోకి తీసుకొచ్చి ఉద్యోగులుగా చూపి సంక్షేమ పథకాలన్నీ దూరం చేయడం జగన్ రెడ్డి దుర్మార్గ



పాలనకు ప్రత్యక్ష నిదర్శనమని మండిపడ్డారు. మాటివ్వడం, మోసం చేయడంలో జగన్ రెడ్డిని మించిన వారు ఎవరూ లేరని డా??చదలవాడ ధ్వజమెత్తారు.మరోవైపు పట్టణంలో కనీస పారిశుధ్యం లేకపోయినా ఎమ్మెల్యే,మున్సిపల్ కమిషనర్ పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు.ఇప్పటి వరకు నలుగురు కమిషనర్లు మారినా పారిశుధ్యాన్ని మాత్రం పట్టించుకోవడం లేదన్నారు.వెయ్యి మంది కార్మికులు ఉండాల్సిన పట్టణంలో కేవలం 400 మంది మాత్రమే ఉండడం ఏమిటని ప్రశ్నించారు. మున్సిపాలిటీకి ఏటా రూ.20 కోట్లకు పైగా ఆదాయం వస్తున్నప్పటికీ, కనీస వసతులు లేకపోవడం ఎమ్మెల్యే చేతకానితనం కాదా అన్నారు. ప్రతి రోజు ఎమ్మెల్యే రూ.2 లక్షల చొప్పున ఐదేళ్లలో దాదాపు రూ.10 కోట్లకు పైగా మున్సిపల్ ఆదాయాన్ని జేబులో వేసుకోవడం వల్లనే ఈ రోజు ఉద్యోగులకు జీతాలివ్వలేక ˊపోతున్నారని, ఫలితంగా వారు రోడ్డెక్కాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. కాలువల్లో మురుగు తీయక, రోడ్లపై చెత్త తొలగించకుండా ప్రజల్ని రోగాలపాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అవినీతి,అధికారుల అలసత్వం, ప్రభుత్వ చేతకానితనం వలనే మున్సిపల్ కార్మికులు రోడ్డెక్కి రోధించాల్సి వస్తోందని డా.చదలవాడ అరవింద బాబు మండిపడ్డారు. ఎమ్మెల్యేకి సిగ్గుంటే తక్షణమే మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డా.చదలవాడ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, అఖిలపక్ష నాయకులు, తకార్మికుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పిన్నెల్లి సోదరులకు ఘన సన్మానం



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా బోయ రఘురామిరెడ్డి, పల్నాడు జిల్లా వైఎస్ఆర్సిపి యువజన విభాగం సెక్రెటరీగా కొండ బ్రహ్మారెడ్డి నియమితులైన సందర్భంగా, ప్రభుత్వ విప్ పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్ మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి లకు కృతజ్ఞతలు తెలుపుతూ బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ముందుగా బోయ రఘురామిరెడ్డి, కొండ బ్రహ్మారెడ్డి పిన్నెల్లి సోదరులకు బొకేలు అందజేసి కృతజ్ఞతలు తెలిపి దృశ్యాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బోయ రఘురామిరెడ్డి మాట్లాడుతూ తనకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా అవకాశం కల్పించిన పార్టీ నాయకులు పార్టీ పెద్దలు మరియు ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, యువజన విభాగం ఉపాధ్యక్షులు వెంకటరామిరెడ్డి లకు ధన్యవాదాలు తెలియ జేశారు. 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని, జగన్మోహన్ రెడ్డి సారథ్యం లోని వైఎస్ఆర్సిపి మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని బోయ రఘురామిరెడ్డి స్పష్టం చేశారు. కొండ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ పల్నాడు జిల్లా యువజన విభాగం సెక్రటరీగా తనకు అవకాశం కల్పించిన పిన్నెల్లి సోదరులు వైఎస్ఆర్సిపి నాయకులు పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, వార్డు కౌన్సిలర్లు మేకపోతుల రామాంజిరెడ్డి, గట్ల అరుణ కోటిరెడ్డి, చెవ్వ బాలస్వామి రెడ్డి, పోలా శ్రీనివాసరావు, కో ఆప్షన్ నెంబర్ అన్నెం అనంతరావమ్మ, రెడ్డి జనసేన సమితి నియోజకవర్గ అధ్యక్షులు నల్ల వెంకటరెడ్డి బొడ్డు చెంచిరెడ్డి, కొండ రఘురామిరెడ్డి, దొండేటి పుల్లారెడ్డి, కుప్పాల నాగిరెడ్డి, బూతుకూరి రామచంద్రారెడ్డి, వెన్నం వెంకటరెడ్డి, బొమ్మిరెడ్డి రామకృష్ణారెడ్డి, మెట్టు వీరారెడ్డి, మల్లెల అప్పిరెడ్డి, మోర రామకృష్ణారెడ్డి, పొట్లపాటి వెంకటరెడ్డి, చల్ల శ్రీనివాసరెడ్డి, కొమ్మారెడ్డి అంజిరెడ్డి, బిజ్జం సుధాకర్ రెడ్డి, కొండా రమణారెడ్డి, కొండ స్రరెడ్డి, గొట్టం జయపాల్ రెడ్డి, వెన్నం సుదర్శన్ రెడ్డి, జూలకంటి వీరారెడ్డి, గట్ల ఈశ్వర్ రెడ్డి, మల్లెల అప్పిరెడ్డి, బోయ మహేష్ రెడ్డి, తొండపు రంగారెడ్డి, అల్లి జీవన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన సదస్సు: అజయ్ ప్రతాప్ సింగ్



కారంపూడి, మేజర్‌న్యూస్: ఎన్నికల కమిషనర్ వారి ఆదేశాల మేరకు రానున్న సార్వత్రిక ఎన్నికలు 2024లో భాగంగా జనవరి నెల 10వ తేదీ లోపు మండలంలోని ప్రతి గ్రామాల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై ప్రజలకు అవగాహన కల్పించవలసినదిగా ఆదేశించుండగా వారి ఆదేశాల మేరకు ఈరోజు మొదటిగా కారంపూడి మండలం చిన్న కొదమగుండ్ల గ్రామ సచివాలయం నందు సుమారు వందమంది ఓటర్లు సమక్షంలో తహసిల్దారు. కారంపూడి వారు అవగాహన సదస్సును నిర్వహించి వారిచే తెల్ల కాగితం తో డమ్మీ ఓటింగ్ నిర్వహించడ మైనది ఈ కార్యక్రమం నందు చిన్న కోదమగుండ్ల గ్రామం నందు వికసిత్ భారత్ సకల్ప యాత్ర కార్యక్రమంలో పాల్గొనుటకు వచ్చిన గౌరవ రాజ్యసభ సభ్యులు అజయ్ ప్రతాప్ సింగ్ గారు ఎలెక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన సదస్సును పరిశీలించిన ఉన్నారు ఈ యొక్క సదస్సు నందు ప్రజలు వెళ్లడానికి ఓటింగ్ యంత్రాలపై ప్రజల అవగాహన కలిగి ఉండి అపోహాలు విడి స్వేచ్ఛగా పారదశంగా ఎన్నికల్లో పాల్గొనాలని. ఎన్నికల సమయంలో ఓటు వారు వేసిన ఓటు వారు ఎంచుకున్న పార్టీ గుర్తుకే పడినందా లేదా అని సరిచూసుకోనునకు గాను VVPAT నందు Slip నందు చూసుకొని సంతృప్తి చెందవచ్చునని ఈ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన సదస్సును కారంపూడి మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహించబడునని కావున అందరూ ఓటర్లు ఈ అవగాహన సదస్సు నందు పాల్గొని వారు కొన్న అపోహాలు వీడాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమం నందు DLDO. గురజాల గబు నాయక్ కారంపూడి తాసిల్దార్ జి శ్రీనివాస్. ఎంపీడీవో జి శ్రీనివాస్ రెడ్డి. EO(PR&RD) సత్య ప్రసాద్. సెక్టార్ అధికారి వెంకటేష్ .సర్పంచ్ కోటిరెడ్డి. బూత్ స్థాయి అధికారి. సచివాలయ సిబ్బంది మరియు ఓటర్లు పాల్గొన్నారు

## మహా పడిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: మాచర్ల పట్టణంలోని స్థానిక శ్రీశైలం రోడ్డు నందు గల హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి వారి దేవాలయం నందు ఘణంగా అయ్యప్ప స్వామి వారి మండల దీక్ష మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ పల్నాడు జిల్లా అభివృద్ధి మండల చైర్మన్ మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి స్వామి వారికి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 18 మెట్ల పడిపూజ కార్యక్రమం ఘణంగా నిర్వహించారు. అలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండల కాలం పాటు అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం స్వాములందరికి సద్ది ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి మాచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, వైస్ చైర్మన్ పోలూరు నరసింహారావు, కౌన్సిలర్ పోలా శ్రీనివాసరావు,ఆలయ ప్రధాన అర్చకులు బత్తైనపాటి శ్రీనివాస శర్మ, ఆలయ అర్చకులు బత్తైనపాటి ఉమామహేశ్వర శర్మ, వాసవ దత్తు, ఫణి, ఆలయ కమిటీ సభ్యులు మాల ధరించిన స్వాములు, భక్తులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్ష్మయ్యకు ఘన నివాళులర్పించిన యరపతినేని



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివా సరావు తండ్రి యరపతినేని లక్ష్మయ్య 5 వ వర్ధంతి సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు యరపతినేని లక్ష్మయ్య చిత్రప టానికి పూలమాలలు వేసి మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు నివాళులర్పించడం జరిగింది. మరియు పట్టణంలోని 5వ వార్డ్ లో సుందరయ్య కాలనీలో యరపతినేని లక్ష్మయ్య మెమోరియల్ స్కూల్ నందు లక్ష్మయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి,స్కూల్లోని బాలబాలికలకు పుస్తకాలు,పెన్నులు,పలకలు ,బలపాలు పంచి తదుపరి స్వీట్లు పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టణంలోని టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు సుందరయ్య కాలనీ వాసులు,స్కూలు యాజమాన్యం పాల్గొని అందరూ లక్ష్మయ్య కి నివాళులర్పించారు.

## గరుడ మహోత్సవ సేవలో రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం ఆవరణలో వేంచేసి ఉన్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం రాత్రి గరుడ మహోత్సవ సేవ జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు రాజేష్ నాయుడుకి సాదర స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున మహిళా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైసీపీలో నూతన చేరికలు



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్ మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం అడిగోప్పల గ్రామానికి చెందిన 50 కుటుంబాల వారు టీడీపీ పార్టీని వీడి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సమక్షంలో వైసీపీలోకి చేరారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.



## పీఠాధిపతి భూముల సమస్యలను పరిష్కరిస్తాం: జిల్లా కలెక్టర్ శివ శంకర్

నరసరావుపేట,మేజర్‌న్యూస్:లింగంగుంట్ల అగ్రహారం పీఠాధిపతి భూ ముల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ శివశంకర్ అన్నారు. బుధవారం నరసరావుపేట కలెక్టర్ క్యాం పు కార్యాలయంలో భూముల సమస్యపై సమీక్ష జరిగింది. ఈ కార్యక్ర మంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పుష్పగిరి మఠం చంద్రమౌళి , తహశీల్దార్ రమణ నాయక్ , గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఎప్పటినుండో పరిష్కారం కానీ ఇటువంటి సమస్యలకు, అగ్రహారం భూములకు స్థానిక ఎమ్మెల్యే , చంద్రమౌళి చొరవతో వేలాది మంది భూముల లబ్ధిదారులకు ఉపయోగపడ తుందన్నారు..భవిష్యత్ తరాలకు ఈ సమస్య ఎంతో పరిష్కారం చూపుతుందన్ని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# ర్యాలీని అడ్డుకున్న పోలీసులు...!!

## తోపులాటలో క్రింద పడిపోయిన మహిళలు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: గత 16రోజులుగా సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ తమ న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం నెరవేర్చాలని వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాలలో స్థానిక శాసన సభ్యులను కలసి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా స్థానిక మంత్రి అంబటి రాంబాబు కలసి తమ గోడును తెలిపేందుకు స్థానిక తాలూకా నుండి మంత్రి కార్యాలయానికి ర్యాలీగా బయలు దేరారు. కాగా మార్గ మధ్యలోనే భారీగా మొహరించిన పోలీసులు ర్యాలీని అడ్డుకునేందుకు అడ్డుగా పెట్టగా... అది ముందుగానే గమనించిన నిరసన కారులు తమ ర్యాలీని మరో మార్గం వైపు మల్లించారు. ఇది గమనించిన పోలీసులు కేరళ హొటల్ వద్ద బారికేడ్లను అడ్డుగా పెట్టారు. అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ జిల్లా అధ్యక్షులు గుంటూరు మల్లేశ్వరి మాట్లాడుతూ... తాము శాంతి యుతంగా ర్యాలీ నిర్వహిస్తున్నామని, మంత్రిని కలసి వినతిపత్రం మాత్రమే ఇవ్వటం జరుగుతుందని ఈ మేరకు ముందుగానే అనుమతి తీసుకున్నామని, ఇప్పుడు మీరు ఇలా అడ్డుకోవటం ఏమిటంటూ ప్రశ్నించారు. అనుమతి ఇవ్వమంటూ పోలీసులు, వెళ్ళాల్సిందే అని నిరసన కారులు పట్టుబట్టటంతో తోపులాట చోటుచేసుకుంది. ఈ తోపులాటలో మల్లేశ్వరితో పాటు పలువురు అంగన్వాడీ మహిళలు క్రింద పడ్డారు. దీంతో సిఎం డౌన్.. డౌన్.. అంటూ నిరసన కారులు నినాదాలు చేశారు. మంత్రిని కలసి వినతిపత్రం ఇవ్వకుండా తాము వెనుకకు మరలేది లేదు. ఆంటూ అంగన్వాడీ మహిళలు, పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. తమ శాంతియత ర్యాలీని భగ్నం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుంది అంటూ మహిళలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ నినాదాలు చేసారు. ఈ నేపథ్యంలో సంఘీభావం తెలిపేందుకు అక్కడకు వచ్చిన సిఐటియు మండలం కార్యదర్శి పెండ్యాల మహేష్, డివైఎఫ్ఐ పట్టణ నాయకులు రాజకుమార్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రూరల్ సిఐ పి ప్రేమయ్య మాట్లాడుతూ మంత్రి అంబటి ప్రస్తుతం అందుబాటులో లేరని ఇలా ర్యాలీగా కాకుండా ముఖ్యమైన కొందరిని మాత్రమే మంత్రి ఇస్తామని తెలపగా దానికి మహిళలు అంగీకారం తెలపలేదు. తాము ఏ త్యాగాలకైనా సిద్ధమే అంటూ బైటయించారు.

అనంతరం ర్యాలీ మంత్రి కార్యాలయం వరకు రాగానే అంగన్వాడీ ముఖ్య నేతలు మంత్రి పిఏను కలసి వినతిపత్రం అందించారు. కార్యక్రమం లో అంగన్వాడీ సెక్టర్ నాయకులు అహల్య, విమల, ధనలక్ష్మి, వీరమ్మ, సుజాత, అంజలి, జ్యోతి, చామండేశ్వరి, వెంకటలక్ష్మి ఐద్వా నాయకులు విమల పాల్గొన్నారు.

## అభ్యర్థనపత్రం అందజేత



వినుకొండ మేజర్‌న్యూస్: నియోజకవర్గం కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా కాంస్య విగ్రహం ఏర్పాటుకు అభ్యర్థన పత్రం అధ్యక్షులు నక్క రమణారావు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులకు అందజేశారు.వంగవీటి మోహన రంగా 35వ వర్ధంతి సందర్భంగా వినుకొండ నియోజకవర్గం కాపు సంక్షేమ సేన తరపున రానున్న టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వంలో రంగా కాంస్య విగ్రహం కోసం వినుకొండ పట్టణంలో స్థలం కేటాయించాలని అలాగే రంగా విగ్రహం ఏర్పాటు చేయటానికి పూర్తి అనుమతులకు మాకు సహకరించాలని మాజీ ఎమ్మెల్యే జీవీఎస్ ఆంజనేయులు కి అభ్యర్థన పత్రం ఇవ్వడం జరిగినది జీవి మాకు పూర్తిగా స్థలం కేటాయింపుకు మరియు విగ్రహం ఏర్పాటుకు మాకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తానని మాట ఇవ్వడం జరిగిందని కాపు సంక్షేమ సేన అధ్యక్షులు లాయర్ నక్క రమణారావు తెలియజేయడం తెలియజేశారు కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు నారి శెట్టి మహేష్ అడపాల అనిల్ ప్రధాన కార్యదర్శి యాదల వెంకటేష్ ని శంకరరావు అంకారావు వినుకొండ మండల అధ్యక్షులు రావెళ్ల బ్రహ్మం నూజెండ్ల మండల అధ్యక్షులు రాజబాబు కాపు నాయకులు పాల్గొన్నారు.

## పాలకులకు, ఎన్నికల సంఘానికి, దేశ పౌరుడు మనవి

### గంగా-వారాహి అను వాహనంతో ప్రదర్శన

ముత్యం బాలగంగాధర రెడ్డి



పిడుగురాళ్ల టౌన్ మేజర్‌న్యూస్: ప్రత్యేక హొదా పోరాటాన్ని గాలికి వదిలేశారు ఎందుకు, మళ్లీ పోరాటాలు చేయకుండా రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారు ఎందుకు ఆని ముత్యం బాలగంగాధర రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఓట్ల కోసం పదవుల కోసం అనేక ఉచిత పథకాలు పెట్టినట్లుగానే, దేశానికి వెన్నుముక అయినా రైతుకు కూడా ఉచితంగా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఇచ్చే పథకాన్ని పెట్టండి, రైతులను కాపాడండి, దేశభక్తిని కాపాడమని. దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం త్వరగా పూర్తి చేసి, సాగునీరు, త్రాగునీరు సమస్యలను అరికట్టాలని. అభివృద్ధి చెందిన టెక్నాలజీతో అనేక మార్పులు, చేర్పులు చేస్తున్న కారణంగా ఎన్నికల్లో ఈవీఎంలను నిషేధించాలని, బ్యాలెట్ పేపర్ అమలు చేయాలని, ఓటు కార్డుకు ఆధార్ కార్డు లింక్ చేసి దొంగ ఓట్లను అరికట్టాలని కోరుకున్నట్లు తెలిపారు.

## మర్యాదపూర్వక కలయిక



వినుకొండ మేజర్ న్యూస్: విజయవాడ పట్టణంలోని గొల్లపూడిలో ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ ఎలమంచిలి శ్రీకాంత్ ఏకే.ఎఫ్.ఐ బోర్డు ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నికైన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసిన చిన్న కొండాయపాలెం గ్రామా నికి చెందిన జాతీయ కబడ్డీ క్రీడాకారుడు కోమటికుంట శ్రీహరి ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ఉన్న కబడ్డీ క్రీడా కారులను ప్రోత్సహించి, వారికి మెరుగైన శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని శ్రీకాంత్‌ను కోరారు. తప్ప కుండా నావంతు కృషి చేస్తానని వారు హామీ ఇవ్వడం జరిగింది.

## మున్సిపల్ వర్కర్ల సమస్యల పరిష్కరించాలని కోరుతూ మోకాళ్లపై నిలబడి నిరసన



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: మున్సిపల్ వర్కర్ల సమస్యల పరిష్కరించాలని కోరుతూ రెండో రోజు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా పిడుగురాళ్ల పట్టణంలో పారిశుద్ధ కార్మికులు సమ్మె శిబిరంలో మోకాలుపై నిలబడి నిరసన తెలిపారు.

ఈ కార్యక్రమానికి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులకు నష్టం చేసే మూడు చట్టాలు తీసుకొస్తే వాటిని రద్దు చేసే అంతవరకు రైతులు పోరాడారని, అదేవిధంగా కార్మికులు రైతులు ఆదర్శంగా తీసుకొని విజయం సాధించేంతవరకు పోరాడాలని ఆయన పిలుపుని చ్చారు. వైఎస్ జగన్మో హన్‌రెడ్డి అధికారానికి రాకముందు తాను అధికారంలోకి వస్తే అందర్నీ పర్మినెంట్ చేస్తానని, ఇలాంటి మురికి పనులు లక్ష రూపాయలు జీతం ఇచ్చినా ఎవరు చేయలేరని చెప్పి నేడుపారిశుద్ధ కార్మికులను పట్టించుకోకపోవడం సరికాదని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. కావున మున్సిపల్ కార్మి కుల న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని, లేకపోతే దశల వారిగా ఆందోళన చేపడుతామని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు నాయకులు తెలకపల్లి శ్రీనివాసరావు, పారిశుద్ధ కార్మికులు కె సీతారామయ్య, ప్రతాపు, కొండలు,సుజాత, అనంతలక్ష్మి, మరియమ్మ, మార్తమ్మ, గురవయ్య, నాగయ్య, సురేంద్ర పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చినసమగ్ర శిక్ష ఉద్యోగులు



మాచవరం, మేజర్‌న్యూస్: స్థానిక శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డికి సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. గురజాల పట్నంలోని ఆర్ అండ్ బి బంగాళాలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డిని నియోజకవర్గంలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని ఆయన్ని కోరారు. గత కొన్ని నీళ్లు గా వారంతా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానంలో చాలీచాలని జీతాలతో సతమాతమవుతున్నామన్నారు. తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ నజీముద్దీన్, షేక్ జమాల్, పి చంద్రమోహన్, లింకన్, మున్న నాగేశ్వరరావు, చెన్నయ్య, పీ విజయ, వెంకటేష్, జానీ భాష

## జనసేన గ్రామీణ మండలాధ్యక్షుడిగా గండికోట మణికంఠ నియామకం

వినుకొండ మేజర్ న్యూస్: రూరల్ మండల జనసేన పార్టీ అధ్యక్షుడిగా గండికోట మణికంఠ నియామకం జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను చేతుల మీదుగా మణికంఠ కు నియామక పత్రం అందజేశారు.

మణికంఠ మాట్లాడుతూ జనసేన వినుకొండ రూరల్ మండలా ధ్యక్షుడుగా నన్ను నియమించినందుకు జిల్లా నాయకులు గాదె వెంకటేశ్వరరావు, నియోజకవర్గ సమన్వయకర్త నాగ శ్రీనుకు అందుకు సహకరించిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా పార్టీ నాకు అప్పుజెప్పిన బాధ్యతను శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తానని, రానున్న సార్వత్రిక ఎన్నికలలో జనసేన, టిడిపి ఉమ్మడి పార్టీల ప్రభుత్వం వచ్చేందుకు సాయ శక్తులా కృషి చేస్తానని అన్నారు.



## వైసిపి ప్రభుత్వం ముస్లీములను మోసం చేసింది

నాదెండ్ల, మేజర్ న్యూస్: మండలంలోని సాతులూరు గ్రామంలోని ముస్లింలనువైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని ఆ మండల టిడిపి అద్యక్షులు బంరుపల్లి సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు బుధవారం గ్రామంలోనే షాదికాన శిలాఫలకం వద్ద సెల్ఫీ చాలెంజ్ విసిరారు. ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో గత తేదేపా ప్రభుత్వం ముస్లిం షాది ఖానా కొరకు రూ.25లక్షలు మంజూరు చేయించి ఐదు లక్షల రూపాయలు ఖర్చు చేసి ముస్లిం షాది ఖానా పనులు ప్రారంభిస్తే వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చాక ఆ నిధులను ఆపేసి, షాది ఖానా నిర్మాణం ఆపేసి, ముస్లింలకు తీరని అన్యాయం చేసిందన్నారు. ముస్లింలకు ఉన్న పథకాలనన్నిటిని రద్దుచేసి ముస్లింలకు తీరని అన్యాయం చేసిందని సత్యన్నారాయణ అన్నారు. కార్యక్రమంలో గ్రామ ముస్లిం నాయకులు తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 పరీక్ష పై అవగాహన కార్యక్రమం



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: యుటిఎఫ్, జనవిజ్ఞాన వేదిక మరియు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏపీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షకు అవగాహన సదస్సు బుధవారం పట్టణంలోని బి ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ అవగాహన సదస్సులో కృష్ణ గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు పాల్గొని పరీక్ష అవగాహన గురించి అభ్యర్థులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ఈ పరీక్ష మూడు దశలలో జరుగుతుందని ఒకటి ప్రిలిమినరీ రెండు మెయిన్స్ మూడు కంప్యూటర్ ప్రొఫిషియన్సీ టెస్ట్ అని వివరించారు. ఈ పరీక్షకు సంబంధించి ఎక్కడమిక్ మరియు కాంపిటీటివ్ ఎగ్జామినేషన్ తేడా, కట్ ఆఫ్ మార్క్స్, ప్రశ్నాపత్ర సరళి, ఓల్డ్ పేపర్స్ ఎలా ఉంటాయి ప్రిలిమినరీ సిలబస్ ఐదు విభాగాలుగా ఉంటుంది. ఈ విభాగాలను ఒక్కొక్క సబ్జెక్టు సంబంధించి 30 మార్కులు చొప్పున 150 మార్కులు ఉంటాయి. పరీక్షలు ఆన్లైన్ కాకుండా ఆఫ్ లైన్ లో ఉంటాయని వివరించారు. ఈ పరీక్షకు సంబంధించి సుమారుగా 150 పేజీల గ్రూప్ టూ ఏ పరీక్ష మెటీరియల్ మెటీరియల్ మెటీరియల్ అందరికీ అందజేస్తూ , సుమారుగా 30 వేల రూపాయలు విలువైన గ్రూప్ టు పరీక్షకు సంబంధించిన తెలుగు అకాడమీ పుస్తకాలను మాచర్ల గ్రంథాలయానికి అందజేశారు. ఈ సమావేశానికి యుటిఎఫ్ అధ్యక్షులు కేశవరెడ్డి, జెపి కె ఎస్ ప్రసాద్, అయేషా సుల్తానా, నాసర్ రెడ్డి, గాలిబ్, మరియు గ్రూప్ 2 వ్రాసే సుమారు వందమంది అభ్యర్థులు పాల్గొన్నారు.

## అమీర్ బీకి నివాళులు అర్పించిన రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని మద్ది నగర్ 3వ లైన్ కు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హుస్సేన్ సతీమణి అమీర్ బీ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి మల్లెల రాజేష్ నాయుడు బుధవారం మద్దినగర్ వెళ్లి అమీర్ బీ భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్య కర్తలు ఉన్నారు.

## గణపవరంలో వార్డు కౌన్సిలర్లు, ముఖ్య నాయకులతో సమావేశమైన రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ విలీన గ్రామమైన గణపవరం గ్రామ సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు, సమస్యల సత్వర పరిష్కారానికి తన వంతు కృషి చేయనున్నట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు పేర్కొన్నారు. గణపవరంలో వార్డు కౌన్సిలర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు, ముఖ్య నాయకులతో మల్లెల రాజేష్ నాయుడు బుధవారం రాత్రి సమావేశమయ్యారు. సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో ప్రస్తుతం గ్రామంలో నెలకొన్న సమస్యలు.. రాజకీయ అంశాలపై చర్చ జరిగింది. పలు విషయాలపై కూలంకషంగా చర్చించిన రాజేష్ నాయుడు అన్ని విధాలుగా అండగా ఉంటానని. గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికలలో గతం కన్నా భారీ మెజార్టీ సాధించే దిశగా ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన రాజేష్ నాయుడు ని పార్టీ సీనియర్ నాయకులు కెల్లంపల్లి సుందరరావు, కౌన్సిలర్లు తులం సుధాకర్, వలేటి వెంకటేశ్వరరావు, పిల్లి సాగర్ బాబు, షేక్ ఆదామ్ వలి, కాటా వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు కాట్రు రమేష్ తదితరులు సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగయ్య, శంకరరెడ్డి, సుబ్రహ్మణ్యం, బొప్పూడి రామారావు, వెంకన్న రాజు, గాలి బుచ్చయ్య, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల్ని అడ్డుకున్న పోలీసులు



- ఎమ్మెల్యే ఇంటి వద్ద 3 గంటల పాటు బైఠాయించిన అంగన్వాడీలు
- సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి అని డిమాండ్
- మాట తప్పిన సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు



వినుకొండ, మేజర్‌న్యూస్: సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, అంగన్వాడీల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియుసి, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చేపట్టిన సమ్మె బుధవారం 16వ రోజుకు చేరుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలకు వినతి పత్రం అందించే కార్యక్రమానికి పిలుపు నివ్వగా ఏఐటియుసి జిల్లా కోశాధికారి ప్రసన్న కుమారి అధ్యక్షతన అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి అంగన్వాడీల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న వ్యతిరేక విధానాన్ని ఎండగడుతూ నినాదాలు చేశారు. అనంతరం స్థానిక కొత్తపేటలోని లాయర్ స్ట్రీట్ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఇంటి వద్ద చేరుకున్నారు. వినుకొండ సిఐ ఎస్ సాంబశివరావు ఆధ్వర్యంలో పోలీసు బలగాలు ఎమ్మెల్యే ఇంటి వద్ద మోహరించారు. ఎమ్మెల్యే ఇంటి ముఖద్వారం వద్ద పోలీసులు భారీ గేట్ ఏర్పాటుచేసి అంగన్వాడీలను అడ్డుకున్నారు. దీనితో అంగన్వాడీలు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. మధ్యాహ్నం 1 గంట నుండి 3 గంటల వరకు ఎర్రటి ఎండలో ఆందోళన చేస్తున్న అంగన్వాడి మహిళల పట్ల కనికరం చూపలేదు. ఎమ్మెల్యే పిఏ కి వినతిపత్రం ఇచ్చి వెళ్లాలంటూ పోలీసులు తెలపడంతో అందుకు అంగన్వాడీలు నిరాకరించారు. ఎమ్మెల్యే రావాలి అంటూ నినాదాలు చేశారు. కొద్దిసేపటికి పోలీసులు, సిఐటియు, ఏఐటియుసి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు చర్చ అనంతరం ఎమ్మెల్యే ఇంటికి వినతి పత్రాన్ని అందించేందుకు పోలీసులు అనుమతించారు. నాయకులతో పాటు అంగన్వాడి క్లస్టర్ల సభ్యులు కలిసి ఎమ్మెల్యే ఇంటి వద్దకు వెళుతుండగా అంతలో అకస్మాత్తుగా ఎమ్మెల్యే అక్కడకు చేరుకున్నారు. సిఐటియు, ఏఐటియుసి, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సమక్షంలో అంగన్వాడి యూనియన్ జిల్లా కోశాధికారి ఏ.ఎల్ ప్రసన్నకుమారి అంగన్వాడీల సమస్యలను ఎమ్మెల్యేకి విన్నవిస్తూ పక్కనే ఉన్న సిఐటియు నాయకులు కే హనుమంత్ రెడ్డిని వివరించాలని ఆమె కోరడంతో మీరే ఎమ్మెల్యేకి చెప్పండి అని మాట్లాడుతున్న క్రమంలో ఒక్కసారిగా ఎమ్మెల్యే వారి పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించి అంగన్వాడీలను నెట్టివేస్తూ హనుమంత్ రెడ్డిని కింద పడే విధంగా నెట్టారు. ఎమ్మెల్యే అనుచరులు దూషిస్తూ దాడి చేయబోగా అంగన్వాడీలు హనుమంత్ రెడ్డిని చుట్టుముట్టి అడ్డుకున్నారు. కార్యక్రమంలో గంగినేని పద్మ, నాగజ్యోతి, ఉమా శంకరీ, రాజేశ్వరి, షేక్ మున్ని, గాయత్రి, ఏసు మాణిక్యం, కృష్ణకుమారి, శ్రీదేవి సుమారు 400 మంది అంగన్వాడీలు పాల్గొన్నారు.

## మున్సిపల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ అభినందనీయం: ఎం ఈ ఓ కే లక్ష్మి




చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు 23,24వ తేదీ లలో నరసరావుపేట లో జరిగిన పల్నాడు బాలోత్సవ్ లో చిలకలూరిపేట పట్టణంలో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మునిసిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆరు విభాగాలలో ప్రతిభ చూయించారు. ఈ సందర్భంగా పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ముఖ్యఅతిథిగా చిలకలూరిపేట మండల విద్యా శాఖాధికారి కే లక్ష్మి హాజరై జిల్లా స్థాయిలో ద్వితీయ తృతీయ స్థానం అన్ని విభాగాలలో(స్కిట్. ఫాన్సీ డ్రెస్ జానపద కళారూపాలు. అభినయ గేయాలు. రైమ్స్ సోలో సాంగ్) కన్సోలేషన్ లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించడం అభినందనీయం అన్నారు.మెడల్స్ వేసి సర్టిఫికెట్స్ అందించి విద్యార్థులను అభినందించారుప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఏ విషయం లోనూ తక్కువ కాదని నిరూపించారని అన్నారు. విద్య లోనే కాక ఆటలు పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు లో కూడా చురుగ్గా పాల్గొని మెడల్స్ సాధించడం గొప్ప విషయమని అన్నారు. విద్యార్థులతల్లి దండ్రులు పాఠశాలల విద్యార్థుల నమోదు లో సహకరించా లని సమాజ భాగస్వామ్యం తోనే అన్నీ సాధించ గలమని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం లో విద్యా బోధన జరుగుతుం దని డిజిటల్ విద్యా బోధన పద్ధతులు అవలంబిం చడం జరుగుతుందని అన్నారు. ఉచిత పాఠ్య పుస్తకాలు వర్క్ బుక్స్ విద్యాకనుక,ప్రతి నెల ఆరోగ్య పరీక్షలు.అన్నీ పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం జరుగుతుంది. అన్నారుపాటలు రైమ్స్ నేర్పించి ఇన్ని ప్రైజస్ రావడానికి కృషి చేసిన కుమారీ టీచర్ ను ప్రత్యేకం గా అభినందించారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ యం సురేంద్ర రెడ్డి మాట్లా డుతూ విద్యార్థుల పట్ల ప్రభుత్వం ఉపాధ్యా యులు ప్రత్యేక శ్రద్ధ చూస్తున్నారని అన్నారు. పభుత్వ పాఠ శాలలను బలోపేతం చేయ డానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టడానికి పేరెంట్స్ కృషి చేయాల ని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు కే సుధ ఉపాధ్యాయులు పోటు శ్రీనివాస రావు ఏ.నీలి మ టి కుమారీ తల్లిదండ్రులు,ఐఆర్టి టీచర్స్ విశ్వప్రసాద్ అప్పారావు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిపి ఎగ్జిక్యూటివ్ చైర్మన్ విఎల్ లక్ష్మణ దత్తు 86వ జయంతి



మాచర్ల, మేజర్‌న్యూస్: కెసిపి సంస్థల ఎగ్జిక్యూ టివ్ చైర్మన్ డాక్టర్ వెలగపూడి లక్ష్మణ దత్తు 86వ జయంతిని ప్లాంట్ సీనియర్ జనరల్ మేనేజర్ వి వెంకటరమణ ఆధ్వర్యం లో బుధవారం ఘనంగా నిర్వహిం చారు. ముం దుగా ప్లాంట్ లోని లక్ష్మణ దత్తు విగ్రహానికి పూల మాల లతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడు తూ ప్రజలకు నాణ్యమైన సిమెంటును అందిం చడం తోపాటు, కార్మికుల సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి లక్ష్మణ దత్తు అని అన్నారు. కార్మికుల పట్ల ఆయనకున్న సత్సంబంధాలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయనకు యాజమాన్య రత్న బిరుదును ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా ప్రపంచ తెలుగు సమాఖ్య ను స్థాపించి తెలుగు భాషాభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. కెసిపి కర్మాగారాన్ని స్థాపించిన నాటి నుంచి నాణ్యతలో ఎన్నడూ రాజీ పడలేదని, దేశవ్యాప్తం గా ప్రోడక్ట్ కు మంచి గుర్తింపు సంతరించుకుందన్నారు. నాడు నిర్మించిన శ్రీశైలం, నాగార్జునసాగర్ డ్యాం వంటి భారీ కట్టడాలకు కెసిపి సిమెంట్ ను అందించడం జరిగింద న్నారు. అంతేకాకుండా ఒకవైపు క్వాలిటీ కలిగిన సిమెంటును ప్రజల కు అందిస్తూ మరోవైపు కర్మాగారాల పరిసర పట్టణం, గ్రామాలలో ఎన్నో రకాల మౌలిక వసతులు వంటి అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిం దన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి లక్ష్మణ దత్తు అని, ఆయన పుట్టినరోజున క్వాలిటీ దినోత్సవం గా ప్రకటించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కార్మికులు, ఉద్యోగులు, అభిమానుల కు విందు ఏర్పాటుచేసి, ఇటీవల కంటి వైద్య పరీక్షలు నిర్వహి ంచిన మందాది, తేరాల వారికి ఉచితంగా మందులు కళ్లజో ళ్లను అందజేశా రు. కార్యక్రమంలో డీజీఎ ంలు కే రామకోటేశ్వరరావు, బి శ్రీనివాసరా వు, జి శ్రీనివాసరావు, యూనియన్ నాయకులు శివయ్య, నారా యణ, వెల్ఫేర్ అధికారి వెంకటే శ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయం

రౌండప్ 2023

- 95వ ఆస్కార్ అవార్డుల వేడుకల్లో అత్యధికంగా ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్ చిత్రానికి ఉత్తమ చిత్రంతో పాటు ఏడు అవార్డులు వచ్చాయి.
- ప్రపంచ కుబేరుడు, ట్విట్టర్ సీఈవో ఎలాన్ మస్క్ ప్రముఖ మైక్రోబ్లాగింగ్ సైట్ ట్విట్టర్ లో అత్యధిక మంది ఫాలోవర్లు కలిగిన వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. ట్విట్టర్‌లో మస్క్‌కు 133 మిలియన్ల మంది ఫాలోవర్స్ ఉన్నారు.
- వార్షిక పాస్‌పోర్ట్ ఇండెక్స్‌లో మొత్తం 199 దేశాల జాబితాలో గత సంవత్సరం 138వ స్థానంలో ఉన్న భారతదేశం ఈసంవత్సరం 144వ స్థానంలో నిలిచింది.
- ఏప్రిల్ నెలకు గాను ఐక్య రాజ్య సమితి భద్రతా మండలి (యూఎన్ఎస్‌సీ) అధ్యక్ష బాధ్యతలను రష్యా చేపట్టింది.
- చాట్ జీపీటీని ఇటలీ నిషేధించింది.
- అరుణాచల్‌ప్రదేశ్‌ను టిబెట్‌లో దక్షిన భాగమని చెబుతున్న చైనా, దాన్ని జాంగ్‌నామ్‌గా పేర్కొంటూ అక్కడి 11 ప్రాంతాల పేర్లను మార్చింది. చైనా కేబినెట్ జారీ చేసినభౌగోళిక పేర్లపై చైనా పౌర వ్యవహారాల మంత్రిత్వశాఖ చైనీస్, టిబెటన్, పిన్యిన్ అక్షరాలతో ప్రామాణిక పేర్లను విడుదల చేసింది. ఐతే అరుణాచల్‌ప్రదేశ్ భారతదేశంలో అంతర్భాగమని అమెరికా పేర్కొంది.
- ట్విటర్‌లో నీలిరంగులో ఉండే పిట్ట బొమ్మ స్థానంలో క్రిప్టో కరెన్సీ అయిన 'డోజీ కాయిన్' కు సంబంధించిన 'డోజీ' మీమ్ ను ట్విట్టర్ లోగోగా మార్చారు. ఐతే సీఈవో ఎలాన్ మస్క్ మూడురోజుల్లో 'డోజీ' స్థానంలోకి పిట్టనే తిరిగి తీసుకొచ్చారు. జపాన్‌కు చెందిన షిబా ఇను అనే జాతి కుక్కనే డోజీ అంటారు.
- నాటో సైనిక కూటమిలో 31వ సభ్య దేశంగా ఫిన్లాండ్ చేరింది.
- 2024 నవంబర్‌లో ఆర్టెమిస్-2 లూనార్ రాకెట్ ద్వారా చంద్రుడి మీదకు నాసా మళ్లీ వ్యోమగాముల్ని పంపనున్నది. రీడ్ వైజ్‌మాన్, విక్టర్ గ్లోవర్, క్రిస్టినా కోచ్, జెర్మీ హాన్‌సెన్‌లు చంద్రుడిపైకి వెళ్లనున్నారు.
- మే 6వ తేదీన బ్రిటన్ రాజుగా ఛార్లెస్-3 పట్టాభిషేకం జరగనుంది.
- మలేషియా లోఉరి శిక్షను రద్దుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది.
- టిబెట్ బౌద్ధమత గురువు, ఆధ్యాత్మికవేత్త దలైలామా ఓ బాలుడిని ముద్దు పెట్టుకోవడం వివాదాస్పదంగా మారింది. దీంతో ఆయన ఆ బాలుడికి, అతని కుటుంబసభ్యులకు క్షమాపణ తెలియజేశారు.
- బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుఖ్ ఖాన్ ప్రతిష్టాత్మక టైమ్ మ్యాగజైన్ టాప్-100 అత్యంత ప్రభావశీలుర జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు.
- Asteroid 2012 KY3 భూమికి సమీపంగా వెళ్లింది. ఆ గ్రహశకలాన్ని ప్లానెట్ కిల్లర్‌గా పిలుస్తున్నారు.
- ఇండో అమెరికన్ ప్రఖ్యాత గణిత, సంఖ్యా శాస్త్రవేత్త కల్యాంపూడి రాధాకృష్ణరావు (సీఆర్‌రావు) గణిత నోబెల్ పురస్కారానికి ఎంపికయ్యారు.
- ఎలన్ మస్క్ నేతృత్వంలోని స్పేస్ ఎక్స్ సంస్థ ప్రయోగించిన అతిపెద్ద రాకెట్ ప్రయోగం విఫలమైంది. ప్రపంచంలోనే అతి పెద్ద రాకెట్ 'స్టార్‌షిప్' ఆకాశంలోకి దూసుకెళ్లిన కొన్ని నిమిషాలకే గాలిలోనే పేలిపోయింది.
- ఆస్ట్రేలియా టిక్ టాక్‌పై నిషేధం విధించింది.
- అంతర్యుద్ధంతో అట్టుడుకుతున్న సుడాన్ దేశం నుంచి భారతీయుల తరలింపు ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ కావేరి' పేరుతో చేపట్టింది.
- ప్రముఖ టిబెటన్ ఆధ్యాత్మిక గురువు దలైలామా వ్యక్తిగతంగా రామన్ మెగసెసె అవార్డు అందుకున్నారు. ఈ అవార్డును ఆయనకు 1959లో ప్రకటించారు.
- షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ మీటింగ్ ఢిల్లీలో జరిగింది. ఆ సమావేశంలో రష్యా రక్షణ మంత్రి సెర్గీ షోయిగు, చైనా రక్షణ మంత్రి లీ షాంగ్‌పూ ప్రాంతీయ భద్రత అంశంపై చర్చించారు. భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ఉగ్రవాదంపై కలిసి కట్టుగా పోరాడాలన్నారు.
- వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్‌గా భారత సంతతికి చెందిన అజయ్ బంగా నియమితులయ్యారు. అజయ్ బంగా వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్‌గా ఈ ఏడాది జూన్ 2వ తేదీన బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ పదవిలో ఆయన ఐదేళ్ల పాటు కొనసాగుతారు.
- ఆర్గనైజేషన్ ఆఫ్ ది పెట్రోలియం ఎక్స్‌పోర్టింగ్ కంట్రీస్ (ఒపెక్) నుంచి చమురు దిగుమతులను భారత్ భారీగా తగ్గించేసింది. 2022 ఏప్రిల్‌లో భారత్ దిగుమతి చేసుకున్న మొత్తం చమురులో ఒపెక్ దేశాల వాటా 72 శాతం ఉండగా, ఈ ఏప్రిల్‌లో అది 46 శాతానికి పడిపోయినట్టు చమురు ఎగుమతులు, దిగుమతులను లెక్కగట్టే వొర్టెక్సా సంస్థ పేర్కొన్నది.



- అవినీతి కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని, పీటీఐ చీఫ్ ఇమ్రాన్ ఖాన్ అరెస్టైనారు.
- ముగ్గురి డీఎన్ఏతో శిశువు జన్మించిన అరుదైన ఘటన లండన్‌లో జరిగింది. శిశువు తల్లి దండ్రులతో పాటు ఓ మహిళా దాత డీఎన్ఏతో నూతన పద్ధతిలో లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి చెందిన ప్రత్యుత్పత్తి జన్యుశాస్త్ర ప్రొఫెసర్ డగన్ వెల్ ఈ ప్రయోగాన్ని నిర్వహించారు.
- జీ7 దేశాల శిఖరాగ్ర సదస్సు మే 20న జపాన్‌లోని హిరోషిమాలో ప్రారంభమైంది. కరోనా మహమ్మారి, ఉక్రెయిన్ యుద్ధం ప్రభావంతో అప్పుల్లో కూరుకున్న దేశాలకు ఆర్థిక సాయమందిస్తామని జీ7 కూటమి దేశాధినేతలు ప్రకటించారు.
- జపాన్‌లోని హిరోషిమా పట్టణంలో జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహాన్ని భారత ప్రధానమంత్రి మోడీ ఆవిష్కరించారు. జీ7 సదస్సులో పాల్గొనేందుకు జపాన్‌కు వెళ్లిన ప్రధాని మోడీ మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు.
- ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ఎవరెస్ట్ శిఖరాన్ని నేపాల్‌కు చెందిన 53 ఏళ్ల షెర్పా కామి రీటా 27వ సారి అధిరోహించాడు.
- ప్రధాని మోడీ ప్రపంచ నాయకత్వాన్ని గుర్తించి ఫిజీ-కంపానియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఫిజీ-అత్యున్నత గౌరవాన్ని ఫిజీ ప్రధాని సితివేణి రబుకా ప్రదానం చేశారు. ఫిజియేతరులు అతి కొద్దిమంది మాత్రమే ఈ పురస్కరాన్ని అందుకోవడం విశేషం. కాగా.. వారిలో ప్రధాని మోడీ ఉన్నారు.
- పసిఫిక్ ద్వీప దేశాల ఐక్యతకు, గ్లోబల్ సౌత్ అభివృద్ధికి భారత నాయకత్వం వహించినందుకు గాను పాపువా న్యూ గినియా పిఎం మోడీకి అత్యున్నత పురస్కారం లోగోహు ను ప్రదానం చేసింది. చాలా తక్కువ మంది ఈ అవార్డును అందుకున్నారు. వారిలో బిల్ క్లింటన్, ప్రధాని మోడీ లాంటి వారున్నారు.
- పాపువా న్యూ గినియాలో ప్రధాని నరేంద్ర మోదీ టోక్ పిసిన్ భాషలో తమిళ క్లాసిక్ 'తిరుక్కురల్'ను విడుదల చేశారు. టోక్ పిసిన్ భాషలో తిరుక్కురల్ పుస్తకాన్ని విడుదల చేసిన ఘనత పీఎం జేమ్స్ మరాపేకు దక్కిందని పీఎం నరేంద్ర మోదీ తెలిపారు.
- చైనా సొంతంగా నిర్మించిన ప్రయాణికుల విమానం సీ919, తొలిసారి ప్రయాణించింది.
- మౌంట్ ఎవరెస్టు ఎక్కిన అంధుడిగా రాఫా జేమి రికార్డు నెలకొల్పాడు.
- కామి రిటా షెర్పా 28వ సారి మౌంట్ ఎవరెస్టును అధిరోహించారు. గతంలో పసాంగ్ దవా నెలకొల్పిన రికార్డును కామి రిటా అధిగమించాడు.
- లాంగ్ మార్చ్-2ఎఫ్ రాకెట్ ద్వారా మానవ సహిత షెన్‌జౌ-16 వ్యోమనౌకను చైనా విజయవంతంగా ప్రయోగించింది.
- టర్కీ దేశాధ్యక్ష ఎన్నికల్లో వరుసగా మూడోసారి ఎర్డోగాన్ ఎన్నికయ్యారు. రెండు దశాబ్దాలుగా పాలకుడిగా కొనసాగుతున్న ఎర్డోగాన్ తాజాగా జరిగిన ఎన్నికల్లో 52 శాతం ఓట్లు సాధిం చినట్లు ప్రభుత్వ వార్తా సంస్థ అనడోలు న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది.
- నూతన పార్లమెంటు భవనంలో ఏర్పాటు చేసిన 'అఖండ భారత్' చిత్రంపై నేపాల్‌లో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాస్వామ్యానికి నమూ నాగా చెప్పుకునే భారత్ నేపాల్ భూభాగాలను మ్యాప్‌లో పొందుపర్చడం సరైనది కాదని నేపాల్ మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలి విమర్శించారు.
- సూర్యుడికి చేరువైన పార్కర్ సోలార్ ప్రోబ్ స్పేస్‌క్రాఫ్ట్‌ను వినియోగించి సౌర తుఫాన్‌లపై నాసా ప్రత్యేక అధ్యయనం చేస్తున్నది.
- ఐక్యరాజ్య సమితిలోని భద్రతా మండలిలో తాత్కాలిక సభ్య దేశాలుగా (రెండేండ్ల కాలపరిమితికి గాను) అల్జీరియా, గయానా, సియెర్రా లియోన్, స్లొవేనియా, దక్షిణ కొరియా ఎన్నికయ్యాయి.
- చంద్రునిపై నీటి జాడలు, శాశ్వతంగా నీడ, చీకటి ఉన్న ప్రదేశాలను అన్వేషించటానికి ఇండియా, జపాన్‌లు సంయుక్తంగా లూపెక్స్ మిషన్‌ను చేపట్టాయి.
- ప్రపంచంలో ఫ్రెండ్లీగా ఉండే నగరాల జాబితాలో కెనడాలోని టొరంటో, ఆస్ట్రేలియాలోని సిడ్నీ లు మొదటి స్థానంలో నిలిచాయి. ఇవి రెండూ 10కి 7.97స్కోర్ సాధించాయి. ఆఫ్రికా దేశం ఘనా రాజధాని అక్రా స్థానికేతరులతో అత్యంత తక్కువ స్నేహపూర్వక నగరంగా నిలిచింది.
- వరల్డ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ప్రపంచ జనాభాకు సంబంధించి ఆసక్తికర మైన గణంకాలను విడుదల చేసింది. ఈ లెక్కల ప్రకారం 2100 నాటికి భారత జనాభా 1,533 మిలియన్లకు చేరుతుంది, అంతేగాక అత్యున్నత జనాభాతో అగ్ర స్తానంతో కొనసాగనుంది. చైనా జనాభా మాత్రం 771 మిలియన్ల వద్ద ఉండనున్నట్లు తెలిపారు. ఇక ప్రపంచం లో అత్యధిక జనాభా ఉండే మూడో దేశంగా 546 మిలియన్లతో నైజీరియా నిలవనుంది. తర్వాతి స్థానంలో 487 మిలియన్ల జనాభాతో పాకిస్థాన్ ఉండనుంది.
- 300 ఏళ్ల చరిత్ర కలిగి ప్రపంచంలోనే అత్యంత పురాతన దినపత్రికలలో ఒకటైన 'వీనర్ జీతంగ్' దినపత్రిక మూతపడింది.
- టైటానిక్ షిప్ శకలాలను చూసేం దుకు ఐదుగురితో వెళ్లిన టైటాన్ సబ్‌మెర్సిబుల్ తీవ్రమైన ఒత్తిడి వల్ల పేలిపోయిందని, దీంతో సంస్థ ముఖ్య కార్యనిర్వాహక అధికారి స్టాక్టన్ రష్, ఆయనతో పాటు అందులో ఉన్న ఐదుగురు పర్యాటకులు మరణించారని అమెరికన్ కోస్ట్‌గార్డ్ ప్రకటించింది.



- టిబెట్ సమస్యలపై చైనాతో చర్చించేందుకు సిద్ధమని ప్రముఖ బౌద్ధ మత గురువు దలైలామా అన్నారు.
- భారత్ వెలుపల తొలి ఐఐటీ క్యాంపస్ టాంజానియాలోని జంజిబర్‌లో నెలకొల్పనున్నట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది.
- అత్యంత ప్రశాంతమైన దేశంగా ఐస్‌ల్యాండ్ వరుసగా 15వ సారి మొదటి ర్యాంక్‌ను చేజిక్కించుకున్నది. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పీస్ ప్రకటించిన ఈ ర్యాంకులలో మోస్ట్ పీస్‌ఫుల్ కంట్రీ జాబితాలో ఇండియా 126వ స్థానంలో నిలిచింది.
- ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదుతో హాటెస్ట్ డేగా జూలై 3 రికార్డు సృష్టించింది.
- ఫ్రాన్స్‌లో పర్యటిస్తున్న ప్రధాని మోదీకి ఆ దేశాధ్యక్షుడు మాక్రాన్ 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లిజియన్ ఆఫ్ హానర్'ను అందించారు.
- అంతర్జాతీయ క్యాంపస్‌ను ప్రారంభించిన తొలి ఐఐటీగా ఐఐటీ-మద్రాస్ రికార్డు సృష్టించింది. ఐఐటీ-మద్రాస్‌కు అనుబంధంగా టాంజానియాలోని జన్‌జిబార్‌లో అంతర్జాతీయ క్యాంపస్‌ను ఏర్పాటు చేసింది.
- ప్రపంచంలోని అతి తక్కువ నివాసయోగ్యమైన నగరంగా పాకిస్థాన్‌కు చెందిన కరాచీ నిలిచింది.
- ఫోర్బ్స్ 2023 స్వీయ మహిళా సంపన్నుల జాబితాలో నలుగురు భారతీయ-అమెరికన్ వనితలు చోటు దక్కించుకున్నారు. వీరు జయశ్రీ ఉల్లాల్, నీర్జా సేథి, నేహా నారేడే, ఇంద్రా నూయి.
- ట్రాన్స్‌జెండర్ మోడల్ రికీ మిస్ నెదర్లాండ్స్ టైటిల్ గెలిచింది. అందాలపోటీలో ఓ ట్రాన్స్‌జెండర్ టైటిల్‌ను దక్కించుకోవడం ఇదే తొలిసారి.
- రష్యాలోఅధ్యక్షుడు పుతిన్ కిరాయి సైన్యం వాగ్నర్ గ్రూప్ తిరుగుబాటు ప్రపంచవ్యాప్తంగా కలకలం సృష్టించింది. సుమారు 24గంటల పాటు తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నాటకీయ పరిణామాల మధ్య తిరుగుబాటుదారులు తమ పురోగమనాన్ని విరమించటంతో రష్యన్లు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. వాగ్నర్ ప్రైవేట్ మిలిటరీ కంపెనీ (పీఎంసీ)ని రష్యా సైన్యానికి చెందిన మాజీ లెఫ్టినెంట్ కర్నల్ దిమిత్రీ ఉత్కిన్ ప్రారంభించారు. పుతిన్ అధ్యక్షుడయ్యాక ఈసంస్థ ప్రిగోజిన్ చేతుల్లోకి వచ్చింది.



# టిడిపి-జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు తథ్యం

- మద్య నిషేధం పక్కన పెట్టి మహిళల పుస్తెలు తెంపుకునే పరిస్థితి తెచ్చారు
- అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించలేదు
- అంగన్వాడీలు రోడ్డు ఎక్కారు పలు ఉద్యోగ సంఘాలది అదే దారి
- వైసీపీ ఎమ్మెల్సీ రైతు సమస్యలు విన్నవించినా న్యాయం జరగలేదు
- మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన ప్రభుత్వం ఏర్పాటు చేయడం తథ్యమని గురజాల మాజీ ఎమ్మెల్యే తిరుపతినేని శ్రీనివాసరావు జోష్యం చెప్పారు. గురువారం పిడుగురాళ్ల టిడిపి కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మాట తప్పను, మడమ తిప్పను అన్న జగన్, సొంత నియోజకవర్గంలో పలు సమస్యలపై ప్రజలు నిలదీస్తున్నారన్న యరపతినేని అన్నారు. యువగళం ముగింపు సభ రాష్ట్రంలో పెను రాజకీయ సంచలనం సృష్టించినదన్నారు.బహిరంగ సభలో చంద్రబాబు,పవన్ కళ్యాణ్,బాలకృష్ణ, లోకేష్ కలిసి ఎన్నికల శంఖారావం పూరించారని,రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి టీడీపీ జనసేన గెలుస్తుందని సూచన ప్రాయంగా వెల్లడించారు.మొన్న సొంత గడ్డ కడపలో మాట తిప్పను, మడమ తిప్పను అన్న ముఖ్యమంత్రి జగన్ ను అడుగడుగునా ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు.అన్నమయ్య ప్రాజెక్టును నిట్ట నిలువుగా ముంచారాన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలపై దాడులు జరిగాయన్నారు.వైఎస్ రాజశేరరెడ్డి కుటుంబ సభ్యుల అనుయాయులు ఇప్పుడు ఏమై పోయారని ప్రశ్నించారు.ఎమ్మెల్యేలను మీ పని తీరు గురించి రిపోర్టు రికార్డులు బాగాలేదని వారిని వెనక్కు నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

రాష్ట్రంలో అంగన్వాడిలు రోడ్డు ఎక్కారాని, టీచర్లు, మున్సిపల్, అధికారులు సిబ్బందితో పాటు అన్ని వర్గాల ప్రజలు రోడ్డెక్కి పరిస్తితి వచ్చిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో మద్యం వల్ల ఎంతో మంది చనిపోయారని, మద్య నిషేధం పక్కన పెట్టి మహిళల పుస్తెలు తెంపే పరిస్తితి వచ్చిందన్నారు. మే నెలలో వేసిన రైతు భరోసా కూడా సరిగా అందలేదన్నారు. అకాల వర్షాల వల్ల పంట నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించిన దాఖలాలు లేవన్నారు. ఉచిత విద్యుత్ ఇవ్వాలసిన దళిత వాడలకి అసలు విద్యుత్ ఇవ్వలేని పరిస్థితి వచ్చిందన్నారు. నిరుద్యోగులకు ఏటా జాబ్ క్యాలెండరు ఎక్కడని అన్నారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగులు చివరకు గంజాయి అమ్మే పరిస్తితి వచ్చిందన్నారు.రాష్ట్రంలో సిఐడిని దుర్వినియోగం చేయడమే కాకుండా అనేక అక్రమ కేసుల్లో ఇరికించి పెడుతున్నారన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాచవరం మండలం లో రైతుల సమస్యల గురించి అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా న్యాయం జరగలేదని శోషల్ మీడియాలో పెట్టారని, ఎమ్మెల్సీకే అధికారులు పనిచేయ కపోతే ఇక సామాన్యుని పరిస్తితి ఏమిటని ప్రశ్నిచారు. ముఖ్యమంత్రి ని ఎవ్వరూ నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు.పల్నాడు ప్రాంతంలో ప్రజలపై వైసీపీ నాయకులు అరాచకాలు చేశారని, ప్రజలు, కార్యకర్తలు సంయమనం పాటించాలని సూచించారు.ప్రజలు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారాన్నారు.రాబోయే రోజుల్లో టీడీపీ, జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల్ని ప్రభావితం చేస్తామన్నారు.పల్నాడులో వచ్చే ఎన్నికలలో మాచెర్ల, గురజాలలో టీడీపి జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## కనకదుర్గ అమ్మవారి జ్యోతుల కార్యక్రమంలో మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట మేజర్‌న్యూస్: పట్టణంలోని భావనారిషి నగర్ లో ఉన్న కనకదుర్గ అమ్మవారి దేవాలయం జ్యోతుల కార్య క్రమం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు సహకారంతో మంగళ వారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన పూజ కార్యక్రమాల్లో రాజేష్ నాయుడు పాల్గొని తీర్థ ప్రసాదాల స్వీకరించారు. 32వ వార్డు కౌన్సిలర్ బిట్రా రాజేంద్రప్రసాద్, రంజిత్‌కుమార్, 34వ వార్డు కౌన్సిలర్ కోటా నాయక్, 35 వార్డు కౌన్సిలర్ రమణిబాయి, పలువురు స్థానిక పార్టీ నాయకుడు కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి కార్యకర్తకూ న్యాయం

### మాజీ మంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి కార్యకర్తకూ న్యాయం చేస్తామని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పార్టీ విజయానికి అందరు కలసికట్టుగా కృషి చేస్తే గెలుపుతీరాలకు సునాయాసంగా చేరుకుంటామని పిలుపు నిచ్చారు. చిలకలూరిపేట క్యాంపు కార్యాలయంలో చిలకలూరి పేట గ్రామీణ, యడ్లపాడు, నాదెండ్ల మండలాల క్లస్టర్ ఇన్ ఛార్జులు, తెదేపా నాయకులతో ప్రత్తిపాటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం వైకాపా ప్రభుత్వం ఆయా వర్గాలకు ఎలాంటి అన్యాయం చేస్తున్నారో అన్ని అంశాలు వివ రించాలని సూచించారు. ఇందుకోసం గ్రామస్థాయి, మండలస్థాయి, క్లస్టర్ ఇన్‌ఛార్జులు కష్టపడి పనిచేయాలన్నారు. లక్షలాదిమంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఆందోళనలు చేస్తుంటే ఆడుదాం ఆంధ్రా అంటూ క్రూరపరిహాసం చేస్తున్న జగన్‌ను సాధ్యమైనంత త్వరగా ఇంటికి సాగనంపడమే అందరి కర్తవ్యం కావాలన్నారు.

# రండి..కదలి రండి

- కాంగ్రెస్ వాదులకు కలలపాటి జాని పిలుపు
- ఏపీకి ప్రత్యేక హెూదా తీసుకొద్దాం
- దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలో తీద్దాం
- రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ




దాచేపల్లి,మేజర్ న్యూస్: రండి..కదలి రండి.. భారత జాతీయ కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకువద్దాం... ఏపీకి ప్రత్యేక హెూదా రప్పించుకుందాం.. కాంగ్రెస్ వాదులారా కలిసి రండి అంటూ రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జాని పిలుపునిచ్చారు. బుధవారం దాచేపల్లి పార్టీ కార్యాలయంలో తరాలపాటి జాను విలేకరులతో మాట్లాడారు.దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన కాంగ్రెస్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిం దని, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలను పెంచిందన్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా వస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఏపీలో కాంగ్రెస్ అధికారం లోకి వస్తేనే ప్రత్యేక హెూదా వస్తుందని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురా వటానికి శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు. ఈ మేరకు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాల న్నారు. కాంగ్రెస్ వాదులారా, రండి, తిరిగి రండి, దేశములో రాహుల్ గాంధీని ప్రధానిని చేద్దాం, 2024లో అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తెద్దాం. అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా "ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు." దేశంలోని"బిజెపిని ఓడిద్దాం... కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం బిజెపి పార్టీ దేశంలో ఉన్న రిజర్వేషన్లను తీసివేయాలని కుట్రతో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ను చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిద్దామ న్నారు. రిజర్వేషన్లను, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం. 2024 ఎన్నికలకు సిద్ధము అవుదాం. మతోన్మాదులను ఓడిద్దాం, ప్రజా స్వామ్యాన్ని కాపాడుకుందాం, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం, మతోన్మాద శక్తులను ఓడించేందుకు అందరం ఒకటవుదాం దేశాన్ని కాపాడుకుందామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి అక్కడ ఇంద్రమ్మ రాజ్యం ఏర్పడిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించుటకు మనమందరం ఏకమవుదామన్నారు. ఆంధ్రప్రదేశ్లో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తుందని కరాలపాటి జానీ ఆకాంక్షించారు. ఆంధ్ర ప్రదేశ్ కి"ప్రత్యేక హెూదా"500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు, మూడు లక్షల రూపాయల వరకు రైతులకు రుణమాఫీ, ప్రతి పేదవానికి ఇంటి స్థలం, ఇల్లు కట్టుకునేందుకు ఐదు లక్షల రూపాయల వరకు రుణం, వెనుకబడిన ప్రాంతాలైన ఉత్తరాంధ్ర , రాయలసీమ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి ఆ ప్రాంతాల్లోని అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని తీసుకుంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ కి తలమానికమైన బ్రాండ్ అంబాసిడర్ గా పేరొందిన, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రభుత్వ పరంగా అన్ని విధాల కాపాడుతుందన్నారు.ఆంధ్రప్రదేశ్ కి ఏకైక రాజధానిగా"అమరావతి"ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తూ, రాష్ట్రంలో నలుమూలల ప్రాంతాలను అభివృద్ధి చేసుకుంటూ ఆనాటి ఇందిరమ్మ ఆశయాలకు అనుగుణంగా, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అందర్నీ అక్కున చేర్చుకొని, వారందరికీ ఆర్థికపరమైనటువంటి, ప్రోత్సాహాలనుస్తూ, పాలన సాగుతుందని,

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున కర్గే, కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు గార్ల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రానున్న కాలంలో అఖండ మెజార్టీ సాధిస్తుందని, కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలను ఏర్పాటు చేయుటకు మనమందరం కలిసి దేశం కోసం, ప్రజాస్వామ్యం కోసం, రాజ్యాంగ హక్కుల కోసం కలిసి పని చేద్దామని ఆహ్వానిస్తున్నామని కరలపాటి జాని పేర్కొన్నారు.

## ఘనంగా దత్తసాయి 9కోట్ల వత్తుల పూజ



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని పురుషోత్తమ పట్నంలో ఉన్న షిర్డీ సాయిబాబా మందిరంలో మంగళవారం రాత్రి శ్రీ షిరిడి సాయి బాబా మందిర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దత్త జయంతి సందర్భంగా దత్తసాయి తొమ్మిది కోట్ల వత్తుల మాహాకాల దీప యజ్ఞం కార్యక్రమం జరి గింది. దాదాపు 6వేల మంది భక్తులు దీప పూజలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా గణపతి సచ్చితానందస్వామి శిష్యులు యోగేశ్వరానంద స్వామి హాజరై ప్రత్యేక సందేశం వినిపించారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంతం దత్త మహా క్షేత్రంగా వెలుగొందుతుందని జోస్యం పలికారు. అలాగే స్థానిక ప్రముఖులు ఆరా మస్తాన్, వీరయ్య చౌదరి పాల్గొని అఖండ దీపాలను తీసుకువచ్చి దీపాలు వెలిగించేందుకు భక్తులకు అందజేశారు. తొలుత భజనలు, కోలాటాల ప్రదర్శనలతో ఆధ్యాత్మిక శోభ వెల్లువిరిసింది. దత్త దీక్ష తీసుకున్న 130 మంది దీక్షా దారుల పర్యవేక్షణలో దీప పూజ ఘనంగా జరిగింది. 150 అడుగుల దీప స్థూపంపై ఉన్న జ్యోతి భక్తులకు దర్శనం ఇచ్చింది. అనంతరం ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో మందిర కమిటీ అధ్యక్షులు ధరణిశ్రీ గో రక్షణ సమితి, దత్త పీఠం చైర్మన్ బత్తినేని శ్రీనివాసరావుతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## సామాజిక సాధికార బస్సు యాత్ర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ, ఎంపీ



చిలకలూరిపేట మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో జరగనున్న సామాజిక సాధికార బస్సుయాత్ర ఏర్పాట్లను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కృష్ణ – ఎన్టీఆర్ – గుంటూరు జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్లు మర్రి రాజశేఖర్, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి బుధవారం సాయంత్రం కృష్ణాజిల్లా పెనుములూరు స్థానిక ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే డా కైలె అనిల్ కుమార్ తో కలిసి పరిశీలించారు. సభా ప్రాంగణం, బస్సు యాత్ర రూట్ మ్యాప్ ను పరిశీలించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు.